ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :200 శుక్రవారం మే 1 5 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## అంతర్జాల నేరగాళ్ల కొత్త మోసాలు

**●అప్రమత్తంగా ఉండాలని రక్షక భటుల హెచ్చరిక**
**●డిజిటల్ అరెస్ట్, కొరియర్ దగా**
**●కృత్రిమ మేధస్సు గొంతు అనుకరణ దారుణం**
**●బ్యాంకు ఖాతాలు ఖాళీ చేసే ప్రమాదకర లంకెలు**







మే 14 (మనప్రజాప్రతినిధి): ప్రస్తుత సాంకేతిక యుగంలో అంతర్జాల నేరగాళ్లు సామాన్య ప్రజలను దోచుకోవడానికి రోజుకో కొత్త పద్ధతిని అవలంబిస్తున్నారు. ఇటీవల కాలంలో 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న మోసాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. కేంద్ర దర్యాప్తు సంస్థ, మాదకద్రవ్యాల నియంత్రణ విభాగం, ఇతర పోలీసు అధికారులమని చెప్పుకుంటూ దృశ్య మాధ్యమ పిలుపుల ద్వారా బాధితులు ఏదో నేరానికి పాల్పడ్డారని భయపెట్టి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. చట్టపరమైన సంస్థలు ఎప్పుడూ ఇటువంటి పిలుపుల ద్వారా అరెస్టులు చేయవు. ఇలాంటి సందేశాలు వస్తే వెంటనే నిలిపివేయాలని రక్షక భట నిలయ అధికారులు హెచ్చరిస్తున్నారు.ప్రమాదకరమైన మరో ధోరణి 'కృత్రిమ మేధస్సు గొంతు అనుకరణ'. ఈ సరికొత్త సాంకేతికతను ఉపయోగించి మీ బంధువులు, స్నేహితుల గొంతును అచ్చుగుద్దినట్లుగా అనుకరిస్తూ నేరగాళ్లు చరవాణికి పిలుపులు చేస్తున్నారు. తాము ఆపదలో ఉన్నామని, అత్యవసరంగా ధనం కావాలని కోరుతూ భావోద్వేగాలకు గురిచేసి నిమిషాల్లోనే ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. తెలియని సంఖ్యల నుండి ఇటువంటి పిలుపులు వచ్చినప్పుడు, ముందుగా సంబంధిత వ్యక్తికి అసలు సంఖ్య ద్వారా సంప్రదించి నిజా నిజాలు నిర్ధారించుకోవాలని సాంకేతిక నిపుణులు సూచిస్తున్నారు. తపాలా, కొరియర్ సేవల పేరుతో జరుగుతున్న మోసాలు కూడా ఈ మధ్య కాలంలో విపరీతంగా పెరిగాయి. మీ పేరు మీద వచ్చిన పొట్లంలో మాదకద్రవ్యాలు, నిషేధిత వస్తువులు ఉన్నాయని, దీనిపై విచారణ జరపాలని బెదిరిస్తూ కేటుగాళ్లు రంగంలోకి దిగుతున్నారు. తనిఖీ రుసుము అనో, కేసు మాఫీ చేయడానికనో కొన్ని జాలపుట లంకెలను పంపి, వాటి ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలిస్తున్నారు. అసలు మీరు కోరని వస్తువుల గురించి వచ్చే పిలుపుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని అంతర్జాల నేర నియంత్రణ విభాగం స్పష్టం చేస్తోంది. పెట్టుబడుల పేరుతో వచ్చే సందేశాలు, పాక్షిక సమయ ఉద్యోగాల ఆశల ద్వారా కూడా భారీ దోపిడీ జరుగుతోంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని ఆశ చూపి, మొదట చిన్న మొత్తంలో లాభాలు ఇచ్చి నమ్మకం కలిగిస్తారు. ఆ తర్వాత పెద్ద మొత్తంలో ధనం కట్టించుకుని అదృశ్యమవుతారు. విద్యుత్ రుసుము కట్టలేదని, సరఫరా నిలిపివేస్తామని వచ్చే సందేశాలలో ఉండే లంకెలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకవద్దు. ఏ ప్రభుత్వ సంస్థ కూడా ఇటువంటి సామాజిక మాధ్యమాల ద్వారా ధనం కట్టమని ఒత్తిడి చేయదు. అంతర్జాల నేరానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే '1930' అనే సహాయక సంఖ్యకు పిలుపునివ్వాలి. ప్రభుత్వ అధికారిక జాలస్థలిలో ఫిర్యాదు చేయాలి. నేరం జరిగిన మొదటి గంటలోపు ఫిర్యాదు చేస్తే, పోగొట్టుకున్న ధనాన్ని వెనక్కి తెచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎవరికీ మీ రహస్య సంఖ్యలు, సంకేతపదాలను వెల్లడించకండి. అపరిచిత వ్యక్తులు పంపే వింత యాప్‌లను మీ చరవాణిలో అమర్చుకోవద్దు. అప్రమత్తతే ఇటువంటి నేరాల నుండి మనల్ని కాపాడే ఏకైక ఆయుధం అని గ్రహించాలి.

## "నా దేశం – నా బాధ్యత" నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా పొదుపు చర్యలు



**- అంతర్జాతీయ సంక్షోభాల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వ కీలక నిర్ణయాలు**
**- ఇంధన పొదుపు, సౌర విద్యుత్, నానో యూరియాపై ప్రత్యేక దృష్టి**

అమరావతి, మే 14 (మనప్రజాప్రతినిధి): ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక సంక్షోభాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. "నా దేశం – నా బాధ్యత" అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా ఇంధన దిగుమతులు, విదేశీ మారక ద్రవ్యంపై తీవ్ర ఒత్తిడి పడుతోందని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు కూడా ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని వివరించారు. ఈ పరిస్థితులను ముందుగానే ఎదుర్కొనేందుకు సమాజాన్ని సిద్ధం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.పొదుపు చర్యలు ప్రజాప్రతినిధులు, అధికారుల నుంచే ప్రారంభం కావాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ కాన్వాయ్‌లలో వాహనాల సంఖ్యను తగ్గించుకోవాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలను పూర్తిగా రద్దు చేసుకోవాలని పేర్కొన్నారు.

2

## ఏపీ పీజీఈసెట్-2026 ఫలితాల విడుదల



**- 93.29 శాతం ఉత్తీర్ణత నమోదు**
**- అధికారిక వెబ్‌సైట్‌లో ర్యాంక్ కార్డులు అందుబాటులో**

ఆంధ్రప్రదేశ్, మే 14 (మనప్రజాప్రతినిధి): ఉన్నత విద్యా ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ పీజీఈసెట్–2026 ఫలితాలను రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. సామాజిక మాధ్యమ వేదికల ద్వారా ఫలితాలను ప్రకటించిన మంత్రి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ ఏడాది నిర్వహించిన ఏపీ పీజీఈసెట్ పరీక్షలకు మొత్తం 9,990 మంది విద్యార్థులు హాజరుకాగా, వారిలో 9,320 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 93.29గా నమోదైందని అధికారులు తెలిపారు. విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారని మంత్రి పేర్కొన్నారు. ర్యాంక్ కార్డులు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.విద్యార్థులు తమ రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్ టికెట్ నెంబర్ నమోదు చేసి ఫలితాలను తెలుసుకోవచ్చని అధికారులు సూచించారు. అదే విధంగా పోర్టల్ నుంచి ర్యాంక్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. విద్యార్థుల సౌకర్యార్థం వాట్సాప్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. 9552300009 నెంబర్ ద్వారా కూడా ఫలితాలను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. డిజిటల్ సేవల ద్వారా విద్యార్థులకు సులభంగా ఫలితాలు అందించేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ఏపీ పీజీఈసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత విద్యలో మరింత ప్రతిభ కనబర్చి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

## ఏపీలో వీఐపీ సంస్కృతికి చెక్



**-కాన్వాయ్‌ను తగ్గించుకున్న సీఎం చంద్రబాబు**
**-ప్రధాని మోదీ పిలుపుతో వాహన శ్రేణి కుదింపు**
**-12 వాహనాల నుంచి కేవలం 4 వాహనాలకే పరిమితం**

అమరావతి, మే 14 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో వీఐపీ సంస్కృతికి స్వస్తి పలికేలా ఒక సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపునకు స్పందిస్తూ, తన అధికారిక వాహన శ్రేణిని (కాన్వాయ్) భారీగా తగ్గించుకున్నారు. సాధారణంగా ముఖ్యమంత్రి పర్యటనల్లో భద్రతా కారణాల దృష్ట్యా 12 వాహనాలు ఉండేవి, కానీ ఇకపై కేవలం 4 వాహనాలతోనే తన ప్రయాణాలు సాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి రావడంతో రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గురువారం ఉదయం ఉండవల్లిలోని తన నివాసం నుంచి వెలగపూడి సచివాలయంలో జరిగే కీలక కేబినెట్ సమావేశానికి వెళ్లే సమయంలో సీఎం ఈ కొత్త విధానాన్ని పాటించారు. కేవలం నాలుగు వాహనాల కాన్వాయ్‌తోనే ఆయన రోడ్డుపైకి రావడంతో సామాన్య ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. భారీ వాహన శ్రేణి వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగడమే కాకుండా, ప్రజాధనం కూడా వృథా అవుతుందని భావించి ఈ మార్పు చేసినట్లు సమాచారం. భద్రతా పరమైన ప్రోటోకాల్స్‌ను పాటిస్తూనే సాధ్యమైనంత తక్కువ వాహనాలను వాడాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు సామాన్యులకు భారంగా మారకూడదని అభిప్రాయపడ్డారు. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ వాహన శ్రేణిని తగ్గించుకోవాలని,

2

## ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలపై దుమారం



చెన్నై, మే 14 (మనప్రజాప్రతినిధి): తమిళనాడు మాజీ ఉప ముఖ్య మంత్రి, డీఎంకే శాసనసభాపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు మరోసారి రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతు న్నాయి. తమిళనాడు అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణస్వీకార కార్యక్రమం సందర్భంగా ఆయన సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది. గతంలో సనాతన ధర్మాన్ని మలేరియా, డెంగీ వంటి వ్యాధులతో పోల్చి, దానిని నిర్మూలించాలని ఆయన చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా కలకలం సృష్టించాయి. ఈ విమర్శల ప్రభావం ఇటీవల జరిగిన ఎన్నికల్లో డీఎంకే పరాజయానికి ఒక ప్రధాన కారణంగా నిలిచిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో ఉదయనిధి స్టాలిన్ చేసిన ఈ వివాదాస్పద వ్యాఖ్యలపై తెలంగాణకు చెందిన ప్రముఖ హక్కుల న్యాయవాది రామారావు తీవ్రంగా స్పందించారు. ఉదయనిధి వ్యాఖ్యలు హిందూ సమాజం యొక్క మత విశ్వాసాలను కించపరిచే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన భారత రాష్ట్రపతికి అధికారికంగా ఫిర్యాదు చేశారు. రాష్ట్రపతి కార్యాల యంలో దాఖలు చేసిన ఈ ఫిర్యాదులో ఉదయనిధి వ్యాఖ్యలను కేవలం భావప్రకటనా స్వేచ్ఛగా పరిగణించలేమని, అవి కోట్లాది మంది మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని రామారావు పేర్కొన్నారు .రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండి ఒక నిర్దిష్ట ధర్మాన్ని కించపరచడం సమాజంలో విద్వేషాలను పెంచే ప్రమాదం ఉందని న్యాయవాది రామారావు తన ఫిర్యాదులో ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలోని శాంతిభద్రతలకు భంగం కలిగించే ఇటువంటి వ్యాఖ్యల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఉదయనిధి స్టాలిన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఏ మీడియా సంస్థలో గానీ, సోషల్ మీడియా లేదా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో గానీ ప్రసారం కాకుండా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్రపతిని అభ్యర్థించారు. ఉదయనిధి స్టాలిన్ తీరుపై ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాల్లో హిందూ సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా ఆయన తన ధోరణిని మార్చుకోకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాప్రతినిధులు అన్ని వర్గాల ప్రజల విశ్వాసాలను గౌరవించాల్సిన బాధ్యత ఉందని, కానీ ఉదయనిధి ఉద్దేశపూర్వకంగానే సనాతన ధర్మాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ వివాదం ఇప్పుడు జాతీయ స్థాయికి చేరడంతో కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్రపతి కార్యాలయం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్నది ఆసక్తికరంగా మారింది.మరోవైపు ఉదయనిధి వ్యాఖ్యల వల్ల డీఎంకే పార్టీకి రాజకీయంగా పెద్ద నష్టం వాటిల్లుతోందని పార్టీలోని కొందరు నేతలు అంతర్గతంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సనాతన ధర్మంపై ఆయన చేస్తున్న అటాక్ వల్ల ఇతర రాష్ట్రాల్లోని మిత్రపక్షాలకు కూడా ఇబ్బందికరంగా మారుతోందని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రాష్ట్రపతికి అందిన ఈ ఫిర్యాదుపై చట్టపరంగా ఎలాంటి విచారణ జరుగుతుందోనని రాజకీయ వర్గాలు నిశితంగా గమనిస్తున్నాయి. ఈ వివాదం సద్దుమణగకపోతే భవిష్యత్తులో డీఎంకేకు మరిన్ని రాజకీయ ఇబ్బందులు తప్పవని తెలుస్తోంది.

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక
శుక్రవారం మే 15 2026



# "నా దేశం - నా బాధ్యత" నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా పొదుపు చర్యలు

మెదటి పేజీ తరువాయి



సమీప ప్రాంతాలకు వెళ్లేటప్పుడు నడక, సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించాలని కోరారు. ప్రతి శుక్రవారం "నో వెహికల్ డే" పాటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజు వాహనాల వినియోగాన్ని తగ్గించి వర్చువల్ సమావేశాలు నిర్వహించాలని సూచించింది. అధికారులు వాహనాలను షేర్ చేసుకోవడం ద్వారా ఇంధనాన్ని ఆదా చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఇంధన వినియోగంపై వారానికోసారి సమీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కొత్తగా కొనుగోలు చేసే వాహనాలు ఎలక్ట్రిక్ వాహనాలే ఉండాలని నిర్ణయించినట్లు తెలిపారు.ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. విదేశీ పర్యటనలకు బదులుగా స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని సూచించింది. బంగారం కొనుగోళ్లపై అధిక ఆసక్తిని తగ్గించుకోవాలని, దీనివల్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని పేర్కొన్నారు. "స్టెప్ ఫర్ ది నేషన్" పేరుతో నడక, సైకిల్ వినియోగంపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇంధన రంగంలో శిలాజ ఇంధనాలపై ఆధారాన్ని తగ్గించేందుకు పీఎం సూర్యఘర్ పథకం, పీఎం కుసుమ్ పథకం వంటి సౌర విద్యుత్ పథకాల అమలును వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుపై కూడా భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు మంత్రి తెలిపారు. అధికంగా యూరియా వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటోందని పేర్కొన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. డ్రోన్ల సహాయంతో నానో యూరియాను సమానంగా పిచికారీ చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఈ చర్యలు ప్రజలను భయపెట్టడానికి కాదని, భవిష్యత్తు సంక్షోభాలను ఎదుర్కొనేందుకు ముందస్తు సన్నద్ధత మాత్రమేనని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి త్వరలోనే భారీ పెట్టుబడులు రానున్నాయని, ఇతర మార్గాల్లో ఆదాయ వృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు.

# ఏపీలో వీఐపీ సంస్కృతికి చెక్

మెదటి పేజీ తరువాయి

దీనివల్ల ఇంధనం ఆదా అవ్వడంతో పాటు పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని హితవు పలికారు. పరిపాలనలో పారదర్శకత, పొదుపు పాటించడం ద్వారా ప్రజలకు మంచి సందేశం ఇవ్వవచ్చని ఆయన పేర్కొన్నారు. కేవలం ప్రచారం కోసం కాకుండా, క్షేత్రస్థాయిలో మార్పు రావాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి సూచనలకు రాష్ట్ర కేబినెట్‌లోని పలువురు మంత్రులు సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే కొందరు మంత్రులు తమ కాన్వాయ్‌లోని అదనపు వాహనాలను వెనక్కి పంపేసి, పరిమిత వాహనాలతోనే విధులకు హాజరవుతున్నట్లు సమాచారం అందుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక ముఖ్యమంత్రి తన సొంత వాహన శ్రేణిని ఇంతలా తగ్గించుకోవడం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో కూడా అనవసర ఖర్చులను తగ్గించే దిశగా త్వరలోనే మరిన్ని సంస్కరణలు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నిర్ణయం పట్ల రాష్ట్రవ్యాప్తంగా సామాన్య ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది. వీఐపీల రాకతో గంటల తరబడి ట్రాఫిక్‌లో వేచి చూడాల్సిన అవస్థలు తప్పుతాయని వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ చొరవ వల్ల అటు భద్రతా సిబ్బందిపై పనిభారం తగ్గడంతో పాటు, పోలీసు యంత్రాంగం ఇతర శాంతిభద్రతల సమస్యలపై దృష్టి సారించే అవకాశం ఉంటుంది. ప్రజాధనాన్ని కాపాడటంలో సీఎం చూపిన ఈ చిత్తశుద్ధిని పలువురు సామాజిక కార్యకర్తలు అభినందిస్తున్నారు.

# ట్రంప్ కీలక చైనా పర్యటన



**-తొమ్మిదేళ్ల తర్వాత చైనాలో ట్రంప్**
**-జిన్‌పింగ్‌తో ముఖ్యమైన ద్వైపాక్షిక చర్చలు**
**-హర్మూజ్ జలసంధిపై చైనాతో మంతనాలు**

జింగ్, మే 14 (మనప్రజాప్రతినిధి): పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించడం అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు సుమారు తొమ్మిదేళ్ల తర్వాత ట్రంప్ ఆ దేశంలో అడుగుపెట్టారు. ఇరాన్‌తో యుద్ధం తీవ్రమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య సంబంధాలను స్థిరీకరించడానికి ఈ పర్యటన దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ట్రంప్ తన వ్యూహాత్మక చతురతతో అగ్రరాజ్యాల మధ్య ఉన్న విభేదాలను పక్కనపెట్టి కొత్త ఒరవడిని తీసుకువచ్చారు. అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాకు ఆటంకం కలిగే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తెరిపించేలా చైనాతో కలిసి పనిచేయాలని ట్రంప్ యోచిస్తున్నట్లు సమాచారం. చైనాకు ఉన్న దౌత్యపరమైన పలుకుబడిని ఉపయోగించి ఇరాన్‌పై ఒత్తిడి తీసుకురావడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. ప్రస్తుతం రాజకీయంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ట్రంప్‌కు ఈ అంతర్జాతీయ విజయం దేశీయంగా కూడా కలిసి వచ్చే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ట్రంప్ వెంట ప్రముఖ వ్యాపారవేత్తలు ఎలాన్ మస్క్, జెన్సన్ హువాంగ్ కూడా ఉన్నారు. వీరి భాగస్వామ్యం వల్ల కేవలం రాజకీయ అంశాలే కాకుండా, సాంకేతిక, వాణిజ్య రంగాల్లో కూడా రెండు దేశాల మధ్య ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. ట్రంప్ బృందానికి చైనా ఉపాధ్యక్షుడు హన్ జెంగ్‌తో పాటు సీనియర్ అధికారులు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ప్రపంచ శాంతిని కాపాడటంలో అమెరికా, చైనాలు కలిసి పనిచేయాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా అధికారులు గుర్తు చేశారు. ట్రంప్ చివరిసారిగా తన తొలి పదవీ కాలంలో 2017లో అధ్యక్ష హోదాలో చైనాను సందర్శించారు. అప్పటి నుండి ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం, ఇతర విభేదాల కారణంగా సంబంధాలు క్షీణించాయి. మళ్ళీ ఇన్నాళ్లకు ట్రంప్ స్వయంగా చైనా గడ్డపై అడుగుపెట్టడం వల్ల ఇరు దేశాల మధ్య నెలకొన్న మంచు వీడుతుందని ప్రపంచ దేశాలు ఆశిస్తున్నాయి. ఈ పర్యటనలో జరిగే చర్చల ఫలితాలు పశ్చిమాసియా సంక్షోభంపై, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపే అవకాశం ఉంది. చైనా పర్యటనలో భాగంగా ట్రంప్, జిన్‌పింగ్ మధ్య జరిగే ముఖాముఖి చర్చల కోసం అంతర్జాతీయ సమాజం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఉగ్రవాదం, సైబర్ భద్రత, పర్యావరణ మార్పులపై కూడా ఈ చర్చల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇరాన్ సంక్షోభం నుంచి ప్రపంచాన్ని గట్టెక్కించడంలో చైనా పాత్ర ఎంతవరకు ఉంటుందో ఈ భేటీ ద్వారా తేలనుంది. మొత్తానికి ట్రంప్ చైనా పర్యటన అటు భౌగోళిక రాజకీయాల్లోనూ, ఇటు ప్రపంచ వాణిజ్య రంగంలోనూ పెను మార్పులకు నాంది పలికేలా కనిపిస్తోంది.

# కేరళ ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్



**-ఉత్కంఠకు తెరదించిన హైకమాండ్**
**-యూడీఎఫ్ కూటమి ఘన విజయం తర్వాత 11 రోజుల సస్పెన్స్**
**-సీఎం రేసులో నిలిచిన కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల**
**-ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడమే**

తిరువనంతపురం, మే 14 (మనప్రజాప్రతినిధి): కేరళ రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి ఎంపికపై గత 11 రోజులుగా నెలకొన్న రాజకీయ ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. కాంగ్రెస్ హైకమాండ్ సీనియర్ నేత వీడీ సతీశన్‌ను ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఏఐసీసీ కేరళ ఇంచార్జ్ దీపా దాస్‌మున్సీ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి 102 స్థానాల్లో ఘనవిజయం సాధించినప్పటికీ, నాయకత్వ ఎంపిక విషయంలో జాప్యం జరగడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యమంత్రి పదవి కోసం వీడీ సతీశన్‌తో పాటు పార్టీ సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల పేర్లు బలంగా వినిపించాయి. ఈ ముగ్గురు నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో తుది నిర్ణయం తీసుకోవడానికి హైకమాండ్‌కు 11 రోజుల సమయం పట్టింది. ఈ ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులు ఎమ్మెల్యేల అభిప్రాయాలను సేకరించి నివేదికను సమర్పించారు. చివరికి సతీశన్ వైపే మొగ్గు చూపిన అధిష్ఠానం, అందరినీ కలుపుకుని వెళ్లాలని సూచించింది. కేసీ వేణుగోపాల్ ఇప్పటికే సతీశన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ పూర్తి మద్దతు ప్రకటించారు.సీఎం ఎంపిక ఖరారైన అనంతరం వీడీ సతీశన్ మీడియాతో మాట్లాడుతూ కేరళలో ఇక కొత్త శకం మొదలైందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం అత్యంత దారుణంగా ఉందని, దానిని గాడిలో పెట్టడంపైనే తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. అస్తవ్యస్తంగా ఉన్న వ్యవస్థలన్నింటినీ సంస్కరించి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గవర్నర్‌ను కలిసే అంశంపై సంకీర్ణ పార్టీల నేతలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని, ఈ విజయం సమిష్టి కృషి ఫలితమని ఆయన పేర్కొన్నారు. వడస్సేరి దామోదరన్ సతీశన్ 1964 మే 31న జన్మించారు. ఆయన పారవూర్ నియోజకవర్గం నుంచి 2001 నుండి వరుసగా ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై తన నియోజకవర్గంలో తిరుగులేని పట్టు సాధించారు. గత ఐదేళ్ల కాలంలో (2021-2026) కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించి ప్రభుత్వంపై సమర్థవంతమైన పోరాటం చేశారు. క్లీన్ ఇమేజ్ ఉండటం, యువతలో ఆదరణ, పార్టీ పట్ల విధేయత ఆయనను సీఎం పీఠం వైపు నడిపించాయి. రాష్ట్రంలోని సీనియర్ నేతల అనుభవాన్ని ఉపయోగించుకుంటూ పాలన సాగిస్తానని ఆయన తెలిపారు.కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మే 4న వెల్లడవగా, ఎల్డీఎఫ్ పదేళ్ల పాలనకు ముగింపు పలికి యూడీఎఫ్ అధికారాన్ని హస్తగతం చేసుకుంది. ఫలితాలు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రిని ఎంపిక చేయాల్సి ఉన్నా, గ్రూపు రాజకీయాల వల్ల ఆలస్యం జరిగింది. తాజాగా సతీశన్ పేరు ఖరారు కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. తిరువనంతపురంలోని కంటోన్మెంట్ హౌస్ వద్ద కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. త్వరలోనే ప్రమాణ స్వీకార కార్యక్రమం తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

జనగామ, మే 14 (మనప్రజాప్రతినిధి): జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం జనగామ మండలంలోని గానుగుపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కేంద్రాలకు ఇప్పటివరకు వచ్చిన ధాన్యం పరిమాణం, కొనుగోలు చేసిన ధాన్యం, హమాలీల సంఖ్య, గన్నీ బ్యాగులు, టార్పాలీన్ల లభ్యత వంటి వివరాలను కలెక్టర్ కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. లారీల రాకపోకలు, లోడింగ్‌కు తీసుకుంటున్న సమయం, ఓపీఎంఎస్ నమోదు ప్రక్రియపై కూడా సమీక్ష నిర్వహించారు.తేమ శాతం వచ్చిన వెంటనే ఎలాంటి ఆలస్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కేంద్రానికి ఒక లారీ కేటాయించినట్లు తెలిపారు. సరిపడా హమాలీలను ఏర్పాటు చేసి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని సూచించారు. మిల్లులకు వెళ్లే లారీలతో పాటు కేంద్రానికి చెందిన ఒక అధికారిని కూడా పంపించి అక్కడ ధాన్యం త్వరగా దిగుమతి అయ్యేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. కేంద్ర నిర్వాహకులు, ఏపీఎంలు, సీసీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.కొనుగోలు, రవాణా అంశాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పౌరసరఫరాలు, సహకార, వ్యవసాయ, రవాణా శాఖల అధికారులు ప్రతిరోజూ కనీసం పది కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# తూర్కవడగామ సర్పంచ్ ఔరద శరణప్ప ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ




తూర్కవడగ్రామ //(మనప్రజాప్రతినిధి):సర్పంచ్ ఔరద శరణప్ప ఆధ్వర్యంలో కంగ్టి మండలంలోని తూర్కవడగామ గ్రామంలో మహిళలు, బాలికల కోసం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వీవో ఓబి శారదాబాయి, గ్రామస్తులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల సమాఖ్య అధ్యక్షురాలు మహానంద ఆలూర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఔరద శరణప్ప పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. 30 రోజుల పాటు సాగే ఈ ఉచిత కుట్టు శిక్షణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మహిళలు మరియు బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును మరింత మెరుగుపరుచుకోవాలని కోరారు.ఈ శిక్షణ కార్యక్రమం సోమవారం (15-05-2026) నుండి ప్రారంభం కానుంది. ఆసక్తి ఉన్న మహిళలు మరియు బాలికలు తమ ఆధార్ కార్డు జిరాక్స్ మరియు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని ఉదయం 9:30 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయానికి రావలసిందిగా మనవి.

# భక్తి శ్రద్ధలతో షోడశ సువాసిన్యర్చన మహోత్సవం




మన ప్రజా ప్రతినిధి కొండపాక :మండల పరిధిలోని మర్పడగ గ్రామంలోని శ్రీవిజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో గురువారం రోజు షోడశ సువాసిన్యర్చన అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అమ్మవారి మూలమంత్ర ఉపదేశం ఉన్న పందొమ్మిది మంది సువాసినులకు క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ దంపతులు సువాసినీ పూజ చేశారు.శ్రీవిద్యా ఉపాసనలో అరుదుగా నిర్వహించే షోడశనిత్యార్చనకు మర్పడగ శ్రీవిజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున క్షేత్రం వేదిక అయింది. అమ్మవారి శ్రీచక్రంలో త్రికోణాకృతిలో పదిహేను మంది నిత్యా దేవతలు బిందువు వద్ద మహానిత్య ఉంటారు. అదే క్రమంలో పదహారు మందిసువాసినులను షోడశి నిత్యలుగా బిందు త్రికోణాకృతిలో కూర్చోబెట్టారు. ప్రధాన కలశం వద్ద ఇచ్ఛా జ్ఞాన క్రియా శక్తుల ప్రతిరూపాలుగా ముగ్గురు సువాసినులను కూర్చోబెట్టారు.ఒక్కొక్కరికి విడివిడిగా షోడశోపచార పూజ నిర్వహించి పదహారు సంఖ్యగల పూలు,పండ్లు,మధురపదార్థాలతో అర్చన చేసి పదహారు రాగాలలో మంగళ హారతులను ఆలపించి నీరాజన సేవ చేశారు.అనంతరం సామూహికంగా అందరికీ పూజ నిర్వహించి ప్రదక్షిణ నమస్కారాలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన శ్రీవిద్యా ఉపాసకులు పాల్గొన్నారు. శనగల వెంకన్నశర్మ, వేలేటి సిద్ధిరామశర్మ, మోహనకృష్ణ, వేదవ్యాస్ తదితరులు వైదిక నిర్వహణ చేశారు. ప్రముఖ పండితులు విఠాల శ్రీకాంతశర్మ, రాచర్ల రఘురామశర్మ, సీతారామశర్మ లతో పాటు పలువురు వేదపండితులు పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది.కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు రవీందర్, మల్లేశం, వీరేశం, గట్టునాగకృష్ణ, రాచకొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# లారీల కోసం రోడ్డెక్కిన రెవెన్యూ అధికారులు



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట: మే 14:లారీల కోసం రోడ్డు ఎక్కిన అధికారులు చేగుంట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించేందుకు అధికారులు నేరుగా రోడ్డెక్కారు. ఆర్డీవో జయచంద్ర రెడ్డి ఆదేశాలతోరెవెన్యూ ఇన్స్పెక్టర్లు జయభరత్ రెడ్డి, సుజాతపోలీసులతో కలిసి హైవేపై వెళ్తున్న లారీలను నిలిపివేసి,వాటిని కొనుగోలు కేంద్రాలకు తరలించారు. ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా, రవాణా ఇబ్బందులు కలగకుండా అధికారులు ఈ చర్యలు చేపట్టారు

# పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోసం రైతుల ధర్నా



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 14 మే:రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో రైతులు పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు ధర్నా నిర్వహించారు.రైతులు మాట్లాడుతూ మేము పండించిన పంట అమ్ముకోవడానికి కూడా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం ఈ ప్రభుత్వం వైఫల్యం చెందిందని రైతులు ఆరోపించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపుతోందని తెలిపారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రైతుల గురించి ఆలోచించి వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేటట్లు అధికారులను ఆదేశించాలని రైతులు కోరుతున్నారు. లేనిపక్షంలో రాబోయే రోజులలో రైతులు అందరం కలిసి ఉద్యమాలు చేస్తామని ప్రజా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు సిద్ధం వేణు,పల్లె నర్సింహారెడ్డి,అనిల్,కిషన్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెక్పోస్టుల నందు నిరంతర నిఘా..



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశం.వరి ధాన్యం తరలింపులో రైతులకు పోలీసులు సహకారిగా ఉండాలని, ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయాలని పోలీసు అధికారులకు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు. జిల్లాలో ఐకెపి కేంద్రాల నుండి వరి ధాన్యం ఎగుమతి, మిల్లర్ల వద్ద దిగుమతి, వరి ధాన్యం రవాణా సౌకర్యం, వరి ధాన్యం అక్రమ రవాణా లాంటి అంశాలకు సంబంధించి గురువారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ అధికారులతో ఎస్పీ నరసింహ ఐపీఎస్ సమావేశం నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు చేశారు. వరి ధాన్యాన్ని తరలించే విషయంలో వాహనాలు సమకూర్చడంలో రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సహకరించాలని, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులతో సమన్వయంగా పనిచేయాలని సూచించారు. అకాల వర్షాలకు వరి ధాన్యం తడవకుండా రైతులను అప్రమత్తం చేయాలని కోరారు. జిల్లాలోకి అంతర్ రాష్ట్ర సరిహద్దు నుండి అక్రమంగా వరి ధాన్యం ప్రవేశించకుండా నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. అక్రమ రవాణా నిరోధించడంలో భాగంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల నందు పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేసేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇసుక పిడిఎస్ బియ్యం పశువులు వరి ధాన్యం లాంటి అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, డిసిఆర్బీ డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ మగ్దుం అలీ, ఇన్స్పెక్టర్లు, శివశంకర్, చరమందరాజు, రామకృష్ణా రెడ్డి, రాజశేఖర్, ఎస్సైలు ఏడుకొండలు, శివతేజ, నవీన్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

# జనగణన ను పరిశీలించిన.... చేగుంట తహసిల్దార్ శివ ప్రసాద్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 14: చేగుంట మండలంలోని రెడ్డిపల్లి కాలనీలో నిర్వహిస్తున్న జనగణనను పరిశీలించిన చేగుంట తహసిల్దార్ శివ ప్రసాద్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 11 నుండి మే 13 వరకు మ్యాపింగ్ చేశారని, ఈరోజు నుండి మండలం లో ఉన్న అన్ని గ్రామాలలో ఇండ్ల గణనను నిర్వహిస్తున్నారని, ఎనిమరేటర్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి ప్రజలు సహకరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ భూమేష్, ఎనుమారేటర్స్ మౌనిక,చల్లా రామకృష్ణ, సూపర్వైజర్ చల్లా లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# హమాలి కార్మికున్ని పరామర్శించిన సిపిఎం నాయకులు ఆలేటి యాదగిరి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజక వర్గం :జనగామ నియోజకవర్గం. ప్రమాదానికి గురైన హమాలి కార్మికున్ని గురువారం రోజున పరామర్శించిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామానికి చెందిన ఉడుత సిద్దుమల్లు తోటి హమాలీ కార్మికులు పని చేస్తూ ఆదివారం రాత్రి పదిన్నర గంటల సమయంలో వడ్లు లారీ లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు వడ్ల బస్తాలు మీద పడి ముగ్గురు కార్మికులు గాయపడ్డారు వడ్ల కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న నిర్వాహకులు సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించకుండా విద్యుత్ దీపాలు వేయకుండా సమయపాలన పాటించకుండా అర్ధరాత్రుల వరకు పని చేయించడంతో కార్మికుల ప్రమాదాలకు గురవుతున్నారని గాయపడిన కార్మికులకు తక్షణమే వైద్య ఖర్చులు భరించాలని వారికి నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం,సిఐటియు, ఆధ్వర్యంలో హమాలీ కార్మికులను ఏకం చేసి గాయపడిన కార్మికులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొండూరు ఎల్ల స్వామి,నారదాసు కనకయ్య నాయకులు,గెల్ల కుమార్,కాసర్ల రవి,కూరెళ్ల నర్సిహులు,నంద నర్సిహులు, మరాఠి కొమురయ్య,నీలా సాయిలు, ప్రభాకర్,పొట్ట ప్రభాకర్ తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# దళితుల పేరుతో దోషిస్తే కఠిన చర్యలు తప్పవు నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు




(మన ప్రజా ప్రతినిధి మే 14/05/26): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్ భూంపల్లి మండలం పోతా రెడ్డి గ్రామంలో దళితులను కులం పేరుతో దూషించి దాడికి ప్రయత్నించిన సంఘటనపై గురువారం నాడు బాధితులను, గ్రామస్తులను కలిసి సంఘటన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డి బిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన దళితులైన యాదగిరి, బాలరాజ్ , కుమ్మరి సత్తయ్య లు నస్కల్ పాత రోడ్ లో తమ ఎడ్లబండ్లలో ఇసుకను తెచ్చుకుంటున్న సందర్భంలో గ్రామానికి చెందిన బండి మురళి గౌడ్, నర్సాగౌడ్ లు అడ్డుకొని మీ ఎడ్ల బండ్లు ఈ రోడ్డు నుండి పోవద్దని జాతి పేరుతో అసభ్యకరంగా దూషిస్తూ దాడికి పాల్పడ్డారు. సమాజము అభివృద్ధి వైపు ముందుకు పోతున్నప్పటికీ దళితుల పట్ల కుల వివక్ష అంటరానితనం అణిచివేత పాల్పడడం మారడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులను కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. గ్రామంలో తహసిల్దార్ ఎస్సై నెల చివరి ఆకరణ పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి కుల వివక్ష , ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం పై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి బిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబాయ్ సంజు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భీమ్ శేఖర్ , గ్రామ నాయకులు చంద్రసాగర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట తో సర్కారు చదువులకు ఊపు




మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :తెలంగాణ ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తుంది. మండలంలోని దుద్దెడ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పాఠశాల హెచ్ఎం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మిద్దె శివకుమార్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చేందుకు అవగాహన కల్పించామన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. అలాగే విద్యార్థులు ఆకలితో చదువు మానేయకుండా ప్రభుత్వం అల్పాహారం, మధ్యాహ్నం భోజన పథకంతో పాటు అల్పాహారం కార్యక్రమాన్ని కూడా బలోపేతం చేస్తున్నారన్నారు. బడీడు పిల్లలందరినీ సర్కార్ బడిలోనే చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. విద్య వ్యవస్థ పై ఖర్చు చేసే ప్రతి పైసా ఖర్చు కాదు. అది భవిష్యత్తు తరాలపై పెట్టే పెట్టుబడు అని తెలిపారు. పిల్లలను ఎంత బాగా చదివిస్తే అదే పెద్ద ఆస్తిగా మారుతుంది అని తెలిపారు. అందుకు తల్లితండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో వేయాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు, సంస్కృతిక కార్యక్రమాలు పాఠశాలలో విధిగా నిర్వహిస్తున్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే బాధ్యత ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఎంత బాధ్యతుందో మాకు అంతే బాధ్యత ఉందన్నారు. పాఠశాల ప్రారంభించే రోజే యూనిఫామ్ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మహాదేవుని శ్రీనివాస్



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,కొమరవెల్లి, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం. కొమురవెల్లి మండలం తపాస్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రుద్రారం దుర్గయ్య, ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం పేదల గృహ కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అనేక కుటుంబాలకు ఆశ్రయం కల్పించడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధి దారులైన మహిళలకు ప్రభుత్వం గృహప్రవేశాలు నిర్వహించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గురువన్నపేట సర్పంచ్ బుడిగే జహంగీర్ గౌడ్, పోసాన్ పల్లి సర్పంచ్ జెగ్రిపోతుల నర్సింహులు,తపస్ పల్లి సర్పంచ్ పుట్ట కనకరాజు,కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య,మాజీ సర్పంచ్ లు చెరుకు రమణా రెడ్డి,సనాది భాస్కర్,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి చంద్రం, జనగాం శ్రీకాంత్,వంగలి నర్సింహులు,సానాది నాగరాజు, యూత్ నాయకులు బుడిగే అశోక్,ఏర్పుల రాజు, మండల కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ బుడిగే బిక్షపతి, యేనిశెట్టి కిరణ్,వివిధ గ్రామాల వార్డు సభ్యులు బొచ్చు కిషన్,ములుగు చంద్రమౌళి,మాచర్ల యాదగిరి,కంకణాల కనకయ్య వివిధ గ్రామాల నాయకులు భాస్కర్,పుల్ల రాయుడు,ఇరి మల్లేశం, బాల్ రెడ్డి,సార్ల కొల్ బాయ్ కనకయ్య,పుట్ట కనకరాజు, రుద్రారం సిద్దులు,ఎల్లం సత్యనారాయణ శ్రావణ్ మరియు చింతల రమేష్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం.ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమం,అభివృద్ధి దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వం కృషి చేస్తుందని,పేద ప్రజానీకానికి,సీఎం సహాయ నిధి ఎంతో ఆసరాన్నిస్తుందని జనగామ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, ఆపదలో అపన్న హస్తమై,నేటి ప్రభుత్వము హయాంలో,ప్రజా సంక్షేమానికి వైద్య రంగానికి పెద్దపీట వేస్తూ,పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కు అందుకున్న వారు బండారి పెంటయ్య,నలబై ఐదు వేలు,సాదులపల్లి కనకయ్య,అరవై వేలు, జక్కు శ్రీశేలం కి అరవై వేల రూపాయలు చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. సిద్దిపేట జిల్లా కార్యదర్శి పూర్వ ఆగం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం,మండల పార్టీ అధ్యక్షులు మరియు సర్పంచ్ కొమ్మురవి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు,కాటం సంజీవయ్య,కొలుపుల యాదగిరి,ముస్త్యాల యాదగిరి,కాశెట్టి ఉపేందర్,నర్సిరెడ్డి, గద్దల మహేందర్,అరుట్ల వినీత్,మహేందర్ రెడ్డి శంకరా చారి,తాటికొండ వేణు,తోడేంగల భాస్కర్,పార్టీ నాయకలు మరియు తదితరులు పాల్గొన్నారు

# కొమురవెల్లి మండలం లో పలు శుభకార్యాలలో పాల్గొన్న మహాదేవుని శ్రీనివాస్



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. కొమురవెల్లి పట్టణ వాస్తవ్యులు పోతుగంటి యాదగిరి కుమారుడు భరత్ నిశ్చితార్థ వేడుకల్లో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఉపసర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్,కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు,టౌన్ యూత్ అధ్యక్షులు గుండా మహేష్,సెక్రటరీ ఎలిశెట్టి కిరణ్,సార్ల శ్రవణ్ కుమార్ మరియు చింతల రమేష్ పాల్గొనడం జరిగింది.

# గురువన్నపేట గ్రామంలో బడిబాట కార్యక్రమం




మనప్రజాప్రతినిధిదినపత్రిక,కొమురవెల్లి,జనగామనియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. కొమురవెల్లి మండలం, గురవన్నపేట లోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఆధ్వర్యంలో జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరు అయిన గ్రామ సర్పంచ్ బుడిగే జహంగీర్ గౌడ్. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో శ్రద్ధ వహిస్తు ఎన్నో ఉచిత పథకాలు అమలు పరుస్తూ విద్యార్థులకు అండగా ఉంటుంది.ప్రవేటు పాఠశాలల మోజులో పడి డబ్బులు వృధా చేసుకోవద్దు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సతీశ్ కుమార్,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు,మల్లికార్జున్, చంద్రారెడ్డి, గిరిబాబు,శ్రీకాంత్ మరియు ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణంలో బడిబాట కార్యక్రమం




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక,విద్యా వారోత్సవాలలో భాగంగా స్థానిక కేజీబీవీ &జూనియర్ కళాశాల, ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం లో చేర్యాల మున్సిపల్ చైర్మన్ శ్రీమతి ముస్త్యాల అరుణ,మూడవ వార్డ్ కౌన్సెలర్ శ్రీమతి కొమ్ము రాజేశ్వరి,మరియు రెండవ వార్డ్ కౌన్సెలర్ కమలాపురం గీతాంజలి,స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి కృష్ణవేణి,పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది..ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో చదువు తున్న విద్యార్థినిలు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని ప్రభుత్వం కలిపిస్తున్న వసతులు, సౌకర్యాలు గురించి వివరించి ప్రేరేపించడం జరిగింది.

# సకల సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.విద్యార్థులకు అర్హత కలిగిన ఉపాధ్యాయుల చేత పాఠశాలలో సకల సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్మురవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శనిగరం వీరస్వామి, మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడిచెల్మి అయోధ్యలు కోరారు.మండలంలోని ఆకునూరు గ్రామంలో 99 రోజుల ప్రజా-పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం ఉపాధ్యాయ బృందం, ప్రజా ప్రతినిధులు కలిసి విద్యా వారోత్సవాలు, బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయుల చేత చక్కటి విద్యాబోధన ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంది.విశాలమైన తరగతి గదులు, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ బుక్స్, ఐఎఫ్ పీ ప్యానల్ ద్వారా పాఠ్యబోధన, లైబ్రరీ,ల్యాబ్ ఇలా అనేక రకాల సౌకర్యాలు కలిగినటువంటి ప్రభుత్వ పాఠశాలల్లోనే గ్రామంలోని పిల్లలు అందరిని ప్రైవేట్ కు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎండి. కరీమొద్దీన్, ఏఏపీసీ చైర్ పర్సన్ ఎండి.సైదా,వార్డు సభ్యులు అందె లక్ష్మీ, జూపల్లి కార్తీక్ రెడ్డి, ఎండి హైమద్, సూర అనిత,భూమని భాస్కర్,గ్రామ పెద్దలు బోయిని రాజు,అందె అశోక్,శెవల్ల రాజయ్య, సూర రాజు,ఎండి. అక్బర్,బోయిని నరేష్,నాగమళ్ల సాయి,పందిల్ల అంజయ్య, యాదగిరి, ఉపాధ్యాయ బృందం, సీఆర్పిలు,తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమకు కొత్త గుర్తింపు.. 'రక్షణ సీమ'గా అవతరణ

అమరావతి, మే 14 (మనప్రజాప్రతినిధి): ఒకప్పుడు రత్నాలకు, ఆ తర్వాత ఉద్యాన పంటలకు ప్రసిద్ధి చెందిన రాయలసీమ ప్రాంతం ఇప్పుడు దేశ రక్షణ రంగంలో కీలక కేంద్రంగా మారేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో రక్షణ, డ్రోన్ పరిశ్రమల్లో భారీ పెట్టుబడులు రాయలసీమకు రానున్నాయి. ఈ క్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు శుక్రవారం భూమిపూజ జరగనుంది.సుమారు రూ.15,803 కోట్ల వ్యయంతో 650 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నారు. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, డీఆర్‌డీఓ సంయుక్తంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నాయి.



కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా భారతదేశపు తొలి ఐదో తరం స్టెల్త్ మల్టీ రోల్ యుద్ధ విమానాలను అభివృద్ధి చేయనున్నారు. స్టెల్త్ టెక్నాలజీ, ట్విన్ ఇంజిన్, సూపర్ క్రూయిజ్ సామర్థ్యాలతో ఈ యుద్ధ విమానాలు రూపొందనున్నాయి. తయారీతో పాటు విమానాల పరీక్షలు కూడా పుట్టపర్తిలోనే నిర్వహించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు అంచనా వేస్తున్నారు. ఏఎంసీఏ ప్రాజెక్టుకు అనుబంధంగా మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అదనంగా మరో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులను ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరో 400 ఎకరాల భూమిని కేటాయించినట్లు సమాచారం. కర్నూలు జిల్లాలో నిర్మిస్తున్న డ్రోన్ సిటీతో కలిసి రాయలసీమలో సమగ్ర రక్షణ పరిశ్రమల వాతావరణం ఏర్పడనుంది. దేశంలోనే అత్యుత్తమ డ్రోన్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో ఏఎంసీఏ ప్రాజెక్టుతో పాటు మరో 12 రక్షణ, డ్రోన్ ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపన జరగనుంది.ఈ అదనపు 12 ప్రాజెక్టుల ద్వారా రూ.4,145 కోట్ల పెట్టుబడులు, 6,071 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్, భారత్ డైనమిక్స్, హెచ్ఎఫ్‌సీఎల్, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ వంటి ప్రముఖ సంస్థలు ఈ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కానున్నాయి. డ్రోన్, రోబోటిక్స్, ఏరోస్పేస్ రంగాలకు చెందిన అనేక సంస్థలు కూడా రాయలసీమలో తమ యూనిట్లు ఏర్పాటు చేయనున్నాయి. ఈ ప్రాజెక్టులు మడకశిర, దొనకొండ, నెల్లూరు, కర్నూలు డ్రోన్ సిటీల్లో ఏర్పాటవుతాయి. భారీ పరిశ్రమల రాకతో రాయలసీమ పారిశ్రామిక ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని ప్రభుత్వం భావిస్తోంది. సాగునీటి ప్రాజెక్టులతో పాటు పరిశ్రమల అభివృద్ధి ద్వారా వెనుకబడిన ప్రాంతమనే ముద్రను తొలగించి రాయలసీమను "రక్షణ సీమ"గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# సంగారెడ్డిలో భారీ ఫుడ్ ఇండస్ట్రీకి శ్రీకారం




సంగారెడ్డి, మే 14 (మనప్రజాప్రతినిధి): సంగారెడ్డి జిల్లాలో భారీ ఫుడ్ ఇండస్ట్రీ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల విస్తీర్ణంలో కేజేఎస్ యూనిట్II పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 1,500 మంది స్థానిక మహిళలకు ఉపాధి లభించనున్నట్లు సమాచారం.కొండాపూర్ మండలం తొగర్పల్లి, అలియాబాద్ గ్రామాల పరిధిలో ఏర్పాటు కానున్న ఈ పరిశ్రమకు రేపు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. పరిశ్రమ స్థాపనతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రాజెక్టు సంగారెడ్డికి రావడంలో జగ్గారెడ్డి, నిర్మల కృషి కీలకంగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి సహకారంతో పరిశ్రమ సంగారెడ్డికి తరలివచ్చినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉండటంతో పారిశ్రామిక సంస్థలు తెలంగాణ వైపు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు.ఈ పరిశ్రమ ఏర్పాటుతో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు పెరగడంతో పాటు మహిళల ఆర్థిక సాధికారతకు దోహదం కానుందని అధికారులు పేర్కొన్నారు. ఆహార ప్రాసెసింగ్ రంగంలో ఆధునిక సాంకేతికతతో పరిశ్రమ కార్యకలాపాలు కొనసాగనున్నట్లు తెలిపారు. స్థానికంగా ఉపాధి లభించడం వల్ల గ్రామీణ ప్రాంతాల ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. సంగారెడ్డి జిల్లాను పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని నాయకులు తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక అభివృద్ధి, ఉపాధి, మౌలిక సదుపాయాల విస్తరణకు ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను జిల్లాకు తీసుకురావడానికి చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు




# పార్థివ దేహానికి నివాళులర్పించిన శీ నన్న...

●సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండలం లాల్ లక్ష్మీపురం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది..
●లాల్ లక్ష్మీపురం గ్రామం ఉప సర్పంచ్ భర్త సంజీవు మృతి చెందగా వారి పార్థివ దేహానికి ప్రజాప్రతినిధిపత్రిక, ప్రజాప్రతినిధిటీవీ చానల్ చైర్మన్ శ్రీనివాస్ నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు..
●సంజీవ్ మరణంతో గ్రామంలో శోక సంద్రంలో నిండిపోయింది.
●సంజీవ అకాల మరణం గ్రామంలో తీవ్రంగా కలిసి వేసింది.
●కడసారిగా సంజీవ కు  కన్నీటి వీడ్కోలు చూసి లాల్ లక్ష్మీపురం గ్రామ ప్రజలు భావిద్వేగానికి లోనయ్యారు...





నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండలం లాల్ లక్ష్మీపురం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది లాల్ లక్ష్మీపురం గ్రామ ఉప సర్పంచ్ భర్త సంజీవు గత మూడు రోజుల క్రితం కడుపునొప్పి రావడంతో హాస్పిటల్ కి వెళ్ళడం తో చూస్తుండగానే మూత్రం బంద్ కావడం లివర్ ప్రాబ్లం అని హాస్పిటల్ డాక్టర్ చెప్పడంతో గ్రామాల్లో ఒక్కసారిగా ఉలిక్కిపడడం జరిగింది సంజీవ అకాల మరణం నమ్మలేకపోతున్నారు అందరితో కలిసిమెలిసి పలకరింపుతో మాట్లాడిన వ్యక్తి మరణించిన విషయం నమ్మలేక పోతున్నారు. ఇలాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం గ్రామంలో తీరని లోటు కడసారిగా సంజీవ కు కన్నీటి వీడ్కోలు చూసి లాల్ లక్ష్మి పురం గ్రామ ప్రజలు కన్నీటి పర్వతమయ్యారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీనియర్ జర్నలిస్టు చిలక రాజు శీను, శ్రీపాటి వెంకన్న, గంజాయి పరం జ్యోతి, తిరుమలేష్, ప్రభాకరు, తదితరులు పాల్గొన్నారు

## రాయలసీమకు కొత్త గుర్తింపు.. 'రక్షణ సీమ'గా అవతరణ

- పుట్టపర్తిలో దేశ ప్రతిష్ఠాత్మక ఏఎంసీఏ ప్రాజెక్టుకు శ్రీకారం
- రక్షణ, డ్రోన్ రంగాల్లో వేల కోట్ల పెట్టుబడులు

అమరావతి, మే 14 (మనప్రజాప్రతినిధి): ఒకప్పుడు రత్నాలకు, ఆ తర్వాత ఉద్యాన పంటలకు ప్రసిద్ధి చెందిన రాయలసీమ ప్రాంతం ఇప్పుడు దేశ రక్షణ రంగంలో కీలక కేంద్రంగా మారేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో రక్షణ, డ్రోన్ పరిశ్రమల్లో భారీ పెట్టుబడులు రాయలసీమకు రానున్నాయి. ఈ క్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు శుక్రవారం భూమిపూజ జరగనుంది. సుమారు రూ. 15,803 కోట్ల వ్యయంతో 650 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నారు. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, డీఆర్‌డీఓ సంయుక్తంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నాయి. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా భారతదేశపు తొలి ఐదో తరం స్టెల్త్ మల్టీ రోల్ యుద్ధ విమానాలను అభివృద్ధి చేయనున్నారు. స్టెల్త్ టెక్నాలజీ, ట్విన్ ఇంజిన్, సూపర్ క్రూయిజ్ సామర్థ్యాలతో ఈ యుద్ధ విమానాలు రూపొందనున్నాయి. తయారీతో పాటు విమానాల పరీక్షలు కూడా పుట్టపర్తిలోనే నిర్వహించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు అంచనా వేస్తున్నారు. ఏఎంసీఏ ప్రాజెక్టుకు అనుబంధంగా మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అదనంగా మరో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులను ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరో 400 ఎకరాల భూమిని కేటాయించినట్లు సమాచారం. కర్నూలు జిల్లాలో నిర్మిస్తున్న డ్రోన్ సిటీతో కలిసి రాయలసీమలో సమగ్ర రక్షణ పరిశ్రమల వాతావరణం ఏర్పడనుంది. దేశంలోనే అత్యుత్తమ డ్రోన్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో ఏఎంసీఏ ప్రాజెక్టుతో పాటు మరో 12 రక్షణ, డ్రోన్ ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపన జరగనుంది. ఈ అదనపు 12 ప్రాజెక్టుల ద్వారా రూ. 4,145 కోట్ల పెట్టుబడులు, 6,071 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్, భారత్ డైనమిక్స్, హెచ్‌ఎఫ్‌సీఎల్, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ వంటి ప్రముఖ సంస్థలు ఈ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కానున్నాయి. డ్రోన్, రోబోటిక్స్, ఏరోస్పేస్ రంగాలకు చెందిన అనేక సంస్థలు కూడా రాయలసీమలో తమ యూనిట్లు ఏర్పాటు చేయనున్నాయి. ఈ ప్రాజెక్టులు మడకశిర, దొనకొండ, నెల్లూరు, కర్నూలు డ్రోన్ సిటీల్లో ఏర్పాటవుతాయి. భారీ పరిశ్రమల రాకతో రాయలసీమ పారిశ్రామిక ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని ప్రభుత్వం భావిస్తోంది. సాగునీటి ప్రాజెక్టులతో పాటు పరిశ్రమల అభివృద్ధి ద్వారా వెనుకబడిన ప్రాంతమనే ముద్రను తొలగించి రాయలసీమను "రక్షణ సీమ"గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# పెట్రోల్ కొరతను నివారించండి

**ప్రభుత్వానికి మరియు అధికారులకు సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందులోనూ ముఖ్యంగా సూర్యాపేట జిల్లాలో పెట్రోల్ బంకుల ముందు నో స్టాక్ బోర్డులు కన్పిస్తున్నాయని వాహన వినియోగదారులు తీవ్ర ఇక్కట్లు పాలౌవుతున్నారని అందువల్ల తక్షణమే పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత అటు ప్రభుత్వం పై ఇటు అధికారులపై ఉందని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు  సోమవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లోని పలు బంకులలో నో స్టాక్ బోర్డులు చూసి వినియోగదారులు ఇక్కట్లను తెలుసుకొని పాత్రికేయులతో మాట్లాడుతూ.... యుద్ధం జరిగినన్ని రోజులు నేరేడుచర్ల ప్రాంతంలో పెట్రోల్ కు డీజిల్ కు ఎలాంటి ఇబ్బంది జరగలేదని తీరా యుద్ద ముగిశాక ఇప్పుడు పెట్రోల్ డీజిల్ కు ఇబ్బంది రావడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వారు గ్యాసుకు పెట్రోల్ కు డీజిల్ కు ఎలాంటి ఇబ్బంది లేదని తరచూ పత్రికా ప్రకటనలు గుప్పిస్తున్నారని కానీ వాస్తవానికి ప్రజలు ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయని ఆ పార్టీకి చెందిన జిల్లా నేతలు తమతో వస్తే ప్రజల ఇబ్బందులు ఏమిటో చూపిస్తామని ఆయన అన్నారు కొంతమంది డీలర్లు కావాలని కృత్రిమ కొరతను సృష్టించి ప్రజలను ఇక్కట్ల పాలు చేస్తున్నారని వారం రోజుల కిందటి వరకు హార్వెస్టర్లకు వందలాది వేలాది లీటర్లు డీజిల్ సరఫరా చేసిన డీలర్లు ఇప్పుడు వాటితో అవసరం తీరిపోయాక పెట్రోలియం ఉత్పత్తులకు ఎందుకు కొరత ఏర్పడిందో అధికారులు వాకబు చేయాలని కొరత ఏర్పడితే రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఏర్పడాలి గాని కొన్ని కొన్ని జిల్లాల్లో తీవ్రమైన కొరత ఉండటం కొన్ని జిల్లాల్లో లేకపోవడం ఏమిటి అని ఆ మతలబు ఎక్కడ ఉందోఅధికారులు మంత్రులు వాకబు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ప్రాంతంలో తక్షణమే అధికారులు స్పందించి పెట్రోలియం ఉత్పత్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టి ప్రజలను ఇబ్బందులకు పాలవ్వకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు  పెట్రోల్ బంకులు పరిశీలించిన వారిలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ఉన్నారు

# పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం





మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.ప్రజా ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కలలు సాకారం అవుతున్న వేళ,చేర్యాల పట్టణంలోని ఎనమీదవ వార్డులో శ్రీమతి ఉట్లపల్లి రేణుక,ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి,పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి,నూతన గృహంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదోడి సొంతింటి కల సాకారం అవుతుందని ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారి కి ఇల్లు ఇవ్వలేదని వారి ప్రభుత్వంలో తెలంగాణ దోపిడీకి గురైందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

